తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పేరు ఉందని రాష్ట్రంలోని విద్యార్థులకు అందజేసిన దాదావు 25 లక్షల పాఠ్యపుస్తకాలు వెనక్కి తీసుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయంపై బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉందని వెనక్కి తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. పుస్తకాలను మళ్లీ ముద్రిస్తే ప్రజలపైనే భారం పడుతుందని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఖజానాకి భారం కలిగిస్తే బీజేపీ ఊరుకోదని హెచ్చరించారు. పుస్తకాలను యథావిధిగా పంపిణీ చేయాలని సూచించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పుస్తకాల్లో కేసీఆర్ బొమ్మ వచ్చి ఉండొచ్చని.. ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేతప్ప ఇచ్చిన పుస్తకాలను తిరిగి తీసుకోవద్దని హితవు పలికారు. పుస్తకాల్లో చించేసిన పేజీల వెనుక జాతీయ గీతం ఉందని తెలిసిందని.. దాన్ని తీసేయడం మంచి పద్ధతి కాదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏపీలో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న పుస్తకాలను అలాగే పంపిణీ చేస్తున్నారని చెప్పారు. పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన కొద్ది గంటల్లోనే ఐదు హామీలపై చంద్రబాబు సంతకం చేశారని తెలిపారు. వృాఎద్ధాప్య పింఛన్లను రూ. 2వేల నుంచి రూ. 4వేలకు పెంచారని అన్నారు.తెలంగాణలో వృాఎద్ధాప్య పింఛన్లు రూ. 4వేలు చేస్తామని చెప్పారని.. కానీ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యిందని అన్నారు. హామీల అమలును రేవంత్ రెడ్డి మరిచిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న విచారణ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ విచారణకు రెడీ అవుతోంది జస్టిస్ చంద్రఘోష్ కమిషన్. ఈ ఎపిసోడ్లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్కు నోటీసులు ఇవ్వబోతోందని టాక్. త్వరలో మరోసారి ఆకస్మిక పర్యటనలకు రెడీ అవుతోంది కమిషన్. నిన్న హైడ్రాలజీ, నిపుణుల కమిటీలను విచారించిన జస్టిస్ ఘోష్.. నేడు ఇంకొందరిని పిలిచింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లను కమిషన్ విచారించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో తాము ఐడెంటిఫై చేసిన అంశాలను వివరించిన రెండు కమిటీలు.. ఎక్కువ నీటిని నిల్వ చేయడం వల్లే సమస్య తలెత్తిందని చెప్పినట్టు తెలుస్తోంది. రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజినీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలపై అఫిడవిట్ ఫైల్ చేయాలని నిపుణుల కమిటీలకు సూచించింది. అఫిడవిట్ల పరిశీలన తర్వాత బహిరంగ విచారణ చేసేందుకు జస్టిస్ పీసీ ఘోష్ సిద్ధమవుతున్నారు. ఇందులో సంబంధం

### కేసీఆర్, హరీష్ రావులకు నోటీసులు..?

ఉన్న వారికి నోటీసులు ఇచ్చేందుకు గ్రౌండ్ వర్క్ కూడా ప్రిపేర్ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల మంత్రి హరీష్కు నోటీసులు ఇచ్చే అవకాశాలున్నట్టు టాక్ వినిపిస్తోంది. మరోవైపు.. విజిలెన్స్ ఇచ్చిన మధ్యంతర నివేదిక సమర్పించాలని గతంలోనే కమిషన్ ఆదేశించినా.. అది ఇప్పటివరకు చేరలేదు. రిపోర్ట్ వెంటనే సమర్పించాలని మరోసారి ప్రభుత్వానికి, విజిలెన్స్ విభాగానికి లేఖ రాయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ ఆకస్మిక పర్యటనలకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. టెక్నికల్ అంశాల తర్వాత ఆర్థిక అంశాలపై కమిషన్ దృాఎష్టి సారించనుంది కమిషన్. ఆనకట్ట నిర్మాణ అంచనాలు, రుణాలు, వడ్డీ రేట్లపై విచారణ చేయనుంది. విచారణలో భాగంగా ఇటీవల అండ్ , నవయుగ, ఆఫ్కాన్ కన్స్ట్రక్షన్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యాయి. ఆరోపణలపై కమిషన్ వివరణ కోరగా.. తమకు టైం బౌండ్ పెట్టారని నిర్మాణం కంపెనీలు చెప్తున్నాయి.. ప్రభుత్వం విధించిన సమయంలో



ప్రాజెక్టు పూర్తిచేసి అందించామని అంటున్నాయి. ఇదే విషయం అఫిడవిట్ రూపంలో సమర్పించాలని కమిషన్ సూచించింది. అఫిడవిట్లో సమాచారంతో విచారణను తప్పుదోవ పట్టించాలని చూస్తే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని అధికారులను హెచ్చరించింది కమిషన్. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ ఇచ్చేందుకు జూన్ 30న డెడ్ కావడంతో నిర్మాణ కంపెనీలు, అధికారులు, సంబంధిత వ్యక్తుల నుంచి అన్ని వివరాలు సేకరిస్తోంది కమిషన్. శుక్రవారం మరికొంతమంది అధికారులను, ఇతర వ్యక్తులను విచారించనుంది.

## కేసీఆర్ కుటుంబానికి షాపాలు తగిలాయి



### పుష్ప లీల మాజీ మంత్రి

తెలంగణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్కి శాపాలు తగిలి ఈరోజు ఇంట్లో కూర్చువాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి పుష్పలీల విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్లో ఆమె మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం లో ఒక్క వికెట్ పడింది, కవిత లిక్కర్ స్కాం లో ఇరికింది. లంఛానికి నిదర్శనంగా ఉన్న కేసీఆర్ కుటుంబం నిరుద్యోగులను, రైతులను బాధ పెట్టారు కాబట్టే ఈరోజు వాళ్ళకి ఆ పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నిధుల్లో విద్యార్థులకు ఇవ్వాల్సినవన్నీ కప్పిపెట్టుకుంటున్నారు. బీజేపీ 400 పార్ అని రెచ్చిపోతుంటే, బీఆర్ఎస్ ఇక్కడ వాళ్ళ అక్రమాలు కొనసాగిస్తున్నారు. నెక్స్ట 6 నెలలు కూడా మోడీ ఉంటాడని నమ్మకం లేదు. సెమి రెసిడెన్షియల్ స్కూల్ ల వల్ల ఎస్సీ లు ఎస్టీ లు బీసీ లు లబ్ది పొందుతారు. ఒక్క టీచర్ ఉంటే స్టూడెంట్ లేకపోవడం వల్ల సింగల్ టీచర్ స్కూల్స్ మూసేసాం అని కేసీఆర్ కాహానీలు చెప్తున్నారు. బీఆర్ఎస్ ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా డబ్బులు మూటగట్టుకున్నారు. కేసీఆర్ ఎప్పుడూ ఫార్మ్ హౌస్ నుంచే బయటికి రాలేదు కానీ ఈరోజు రైతుల గురించి విద్యార్థుల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారు. పేరెంట్ కమిట్టలు వేసి, మంచి టీచర్లను పెట్టి, విద్య విధానం పై సమీక్షించిన తరువాత సెమి రెసిడెన్షియల్ స్కూళ్ల విధానం పై మార్పులు చేర్పులు జరుగుతాయి.

# కేసీఆర్‌కు ఉచ్చు బిగుస్తుందా?



### పవర్ కమీషన్ నోటీసులపై నోరు తెరుస్తారా

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మాజీసీఎం కెసిఆర్ మెడకు ఉచ్చు బిగుస్తోందా? తెలంగాణలో విద్యుత్ కొనుగోలు కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహ రెడ్డి కమిషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కు జారీ చేసిన నోటీసులపై ఆయన ఏం సమాధానం చెప్పబోతున్నారు? ఎల్ నరసింహారెడ్డి కమిషన్ కేసీఆర్ కు ఇచ్చిన నోటీసుల గడువు నేటితో ముగియనున్న నేపథ్యంలో కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకోబోతున్నారు? అన్నది ఇప్పుడు తెలంగాణాలో చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ కు పవర్ కమీషన్ నోటీసులు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్నారు. ఇక ఇదే సమయంలో పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ను విద్యుత్తు కొనుగోలుపైన, కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్ల పైన వివరణ కోరింది. అయితే పార్లమెంటు ఎన్నికలకు ముందే కేసీఆర్ కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల్లో అసలైన గేమ్ ఛేంజర్ పవన్ కాదు ఆయనే..అయినా ఎవరు గుర్తించడం లేదు.. పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కెసిఆర్ కమిషన్ ను కోరారు. అయితే కమిషన్ జూన్ 15వ తేదీ వరకు గడువు ఇవ్వడంతో నేటితో గడువు ముగియనున్న క్రమంలో ఆయన ఏం సమాధానం చెబుతారు అన్నది ఆసక్తిగా మారింది.

ఇప్పటికే కేసీఆర్ లిఖితపూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

జ కేసీఆర్ వివరణ ఇవ్వకుంటే కమీషన్ ఏం చేస్తుంది అయితే గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏం నిర్ణయం తీసుకుంటుంది అన్నది కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ కు మళ్ళీ గడువును పొడిగిస్తుందా.. లేకా మళ్లీ సమన్లు జారీ చేస్తుందా అన్నది తెలియాల్సి ఉంది.

టెండర్ల ప్రక్రియ లేకుండా ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు జరిగాయని, చత్తీస్గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్ లపై విచారణ కొనసాగుతుందని, దీనిపై 25మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి కమిషన్ పేర్కొంది.

జెన్కోకు సంబంధం లేకుండా గత ప్రభుత్వ కీలక నిర్ణయాలు అయితే మాజీ సీఎం కేసీఆర్ నోటీసులకు ఇంకా సమాధానం ఇవ్వలేదని సమయం కావాలని అడుగుతున్నారని కూడా వివరించింది. నాడు కీలకమైన మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. జెన్కోకు ఎటువంటి సంబంధం లేదని, భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని మొత్తం ఎంత నష్టం వచ్చిందనేది తేలాల్సి ఉందని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

ఏది ఏమైనా ఈ వ్యవహారంలో కేసీఆర్ ఈజీగా బయటపడే అవకాశం లేదని తెలంగాణ రాష్ట్రంలో టాక్ నడుస్తోంది.

## గొర్రెల మేకల పంపిణీలో కోట్లు స్కాం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గొర్రెల మేకల పంపిణీ లో కోట్లు స్కాం జరిగిందంటే ఆశ్చర్యంగా ఉంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ ఆరోపించారు. శుక్రవారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. అవినీతి పనులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పశుసంరక్షణ శాఖ, ప్రిన్సిపాల్ హస్బండ్రీ సెక్రెటరీ గా ఎవరిని నియమించిన తప్పుచేసిన వారి పై చర్యలు తీసుకోవాలి. దీని వెనక ఎవరున్నా వాలు దేశాన్ని వదిలి వెల్లకుండా చూడాలి. 2 వీలర్, ఆటో రీసా, అంబులెన్స్ లో ట్రాన్స్పోర్ట్ చేశారంటే పెద్ద వాళ్ళ ప్రమేయం లేకుండా ఇది జరగదు. ఈడి ఈ విషయం పై రంగం లోకి దిగుతోంది.రాష్ట్రంలో ని ఏ వ్యవస్థ అయినా ఇటువంటి పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి అని నిరంజన్ అన్నారు.

# వంశీ వర్సెస్ ఎమ్మెల్యేలు

- ఎంపీ స్థానం ఓటమిపై రాజుకుంటున్న అగ్గి మహబూబునగర్
- లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ ఓటమి చెందడానికి పార్టీలోని వర్గవిభేదాలే కారణమన్న గుసగుసలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహబూబ్నగర్ లోక్సభ స్థానంలో కాంగ్రెస్ ఓటమి చెందడానికి పార్టీలోని వర్గవిభేదాలే కారణమన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. తక్కువ ఓట్లతో వంశీచంద్రెడ్డి ఓటమికి సిట్టింగ్ ఎమ్మెల్యేలే కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్థాగతంగా బలం లేని బీజేపీని ఓడించడం.. ఓటమి బాధతో ఉన్న బీఆర్ఎస్ను లెక్కలోకి తీసుకోకుండా ఇక గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. కానీ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో మూడు సెగ్మెంట్లు మినహా మిగతా వాటిలో బీజేపీకి భారీ మెజారిటీ వచ్చింది.

ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్నా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే పార్టీ అభ్యర్థి ఓడిపోవడంపై అధిష్ఠానం గుర్రుగా ఉన్నట్టు సమాచారం. ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో కొందరు ఎమ్మెల్యేలు కావాలనే ఓడించారని ఏఐసీసీ నేత రాహుల్గాంధీకి వంశీ ఫిర్యాదు చేశారట. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలిసింది. వారికి రాబోయే రోజుల్లోనూ ఎలాంటి పదవులు ఇవ్వొద్దని సూచించారట. ఇదిలావుండగా ఎంపీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సీఎం రేవంతడ్డి.. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి ఇస్తానని ప్రకటించడంతో బీసీ సామాజిక వర్గానికి గౌరవం దక్కుతుందని అంతా భావించారు. కానీ అదే నియోజకవర్గంలో బీజేపీకి భారీ లీడ్ రావడంతో మిగతా సామాజిక వర్గాల నేతలు ఎమ్మెల్యేకు మంత్రి పదవి వద్దని సూచిస్తున్నారట. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వర్గం ఎదురుదాడికి దిగింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేని టార్గెట్ చేస్తున్నారంటూ రెడ్డి వర్గంపై విరుచుకుపడింది. కాగా మరోవైపు అధికారం చేపట్టిన కొన్ని రోజులకే ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దందాల్లో మునిగిపోయినట్టు సమాచారం. కొంతమంది ఇసుక దందా.. మరికొందరు మట్టిదందా.. చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేజిక్కించుకున్నారు. అంతేకాకుండా పైరవీలు కూడా పెద్ద ఎత్తున ప్రారంభించారు. నారాయణపేట జిల్లాలోని ఓ ఎమ్మెల్యే తన బంధువులతో ఏకంగా ఇసుక దందాకు తెరలేపారు. దీన్ని కొంతమంది నేతలు చెక్ పెట్టారు.

మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. ఇక ఉమ్మడి జిల్లా కేంద్రంలో అయితే బీజేపీకి లీడ్ రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే అభివృాఎద్ధిలో కలిసి పోదాం అంటూ చేసిన ప్రకటన కాంగ్రెస్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఇదంతా కావాలని కొందరు ఎమ్మెల్యేలు పనిగట్టుకొని పార్టీ అభ్యర్థిని ఓడించారనే ప్రచారం జోరందుకున్నది. ముఖ్యమంత్రి రేవంతడ్డి సొంత జిల్లాలో పార్టీ ఎంపీ ఓడిపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. ఏడు సెగ్మెంట్లలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండి కూడా ఏ మాత్రం క్యాడర్ లేని బీజేపీ గెలవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. ఇక సీఎం కూడా సొంత జిల్లాలో కొంతమంది నేతలు హ్యాండిచ్చారని బాహాటంగా అంటున్నారు. రాష్ట్రంలో ఇతర చోట్ల భారీ మెజారిటీతో గెలిచినా.. సొంత జిల్లాలో మాత్రం కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓటమి పాలు కావడంతో రాజకీయ విమర్శలు చెలరేగాయి. దీంతో ఇదంతా కొంతమంది నేతలు కావాలని బీజేపీకి మద్దతు ఇచ్చారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఇందిరా శోభన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గరిబీ హటావో అని అందరికి సాధ్యమైనంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లను అందించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ అన్నారు. శుక్రవారం ఆమె గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. 42 లక్షల ఇళ్లను ఆరోజు కాంగ్రెస్ ఇచ్చింది. కేసీఆర్ అధికారం లో వచ్చాక, మిగిలిన డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వమని చెబితే, దాన్ని పెడచెవిన పెట్టారు. 2,91,000 మంజూరు లో ఉంటే, పేదవాల్లకి బీఆర్ఎస్ 46973 ఇళ్లను మాత్రమే ఇచ్చింది. డబల్ బెడ్రూమ్ స్కీం లో భాగంగా జీహెచ్ఎంసీ పరిధి లో లక్ష ఇల్లు ఉంటే 79000 ఇల్లు లబ్ధిదారులకు ఇస్తాం అన్నారు. కానీ జీహెచ్ఎంసీ లో 4179 లబ్ధిదారులు మాత్రమే ఉన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అన్ని ఇల్లులు ఇవ్వలేదు. కేసీఆర్, మోదీ పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఓట్ల కోసమే పేదవాళ్ళని మోసం చేసి అధికారం లోకి వచ్చారు. నారాయణపేట జిల్లాలో ఎక్కువ ఇల్లులు ఇవ్వలేదు, హరీష్ రావు జిల్లాలో అత్యధికంగా 7252 ఇల్లు ఇచ్చారు, కేటీఆర్ కవిత పరిధి లో ఉన్న జిల్లాల్లో దాదావు 4000 ఇల్లులు ఇచ్చారు. మోదీ చెప్పిన ఫిగర్ కూడా రీచ్ అవ్వలేదు. జీహెచ్ఎంసీ పరిధి లో బీఆర్ఎస్ కు ఓట్లు పడి ఉండొచ్చు, కానీ పార్లమెంట్ లో మీరు గెలవలేకపోయారని విమర్శించారు.

# ఏపీలో మంత్రులు- శాఖలు

ఏపీలో కొత్త మంత్రివర్గం కొలువుదీరింది. ముఖ్యమంత్రితో పాటు మొత్తం 25 మంది మంత్రులకు ఈ కేబినెట్‌లో చోటు కల్పించారు. కూటమిలోని టీడీపీకి అత్యధిక మంత్రి పదవులు దక్కగా.. జనసేనకు మూడు మంత్రి పోస్టులు దక్కాయి. మరో మిత్ర పక్షం బీజేపీకి రెండు పదవులు వచ్చాయి. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో పాటు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లకు మంత్రి పదవులు ఇచ్చారు. అయితే, సీఎం కాకుండా 24 మంది మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రెండు రోజుల క్రితమే జూన్ 12న మధ్యాహ్నానికి పూర్తయింది. రెండు రోజులు గడుస్తున్నా కూడా మంత్రులకు శాఖల కేటాయింపు జరగలేదు. మొన్నే శాఖల కేటాయింపు ఫిక్స్ అవుతుందని, గురువారం రాత్రి నాటికి పూర్తవుతుందని ప్రచారం జరిగింది. కానీ, నేడు మంత్రులకు వివిధ శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మంత్రివర్గంలోని అందరి మొబైల్ నంబర్లు, ఈ-మెయిల్స్ వివరాలను తాజాగా ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.



**నారా చంద్రబాబు నాయుడు:**

ముఖ్యమంత్రి, లా అండ్ ఆర్డర్, జీఏడీ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు,
మొబైల్ : 99635-10004
97057-10004



**కొణిదెల పవన్ కళ్యాణ్**

- డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా, గ్రామీణాభివృాఎద్ధి, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావణ శాఖలు
మొబైల్ : 93813-09696
pawan.k786@gmail.com



**నారా లోకేష్**

ఐటీ, మానవవనరుల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖలు
మొబైల్ : 0863-2499999
lokeshnara@gmail.com



**ఎన్ఎండీ ఫరూక్**

మైనార్టీ, న్యాయ శాఖలు
మొబైల్ : 98496-99920
ministerfarook@gmail.com



**పయ్యావుల కేశవ్**

ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల శాఖలు
మొబైల్ : 98480-32984
payyavulakeshav@gmail.com



**అనగాని సత్యప్రసాద్, రేపల్లె**

రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖలు
మొబైల్ : 99120-77777
96764-47777
anaganimla@hotmail.com



**నిమ్మల రామానాయుడు**

జలవనరుల అభివృద్ధి శాఖలు
మొబైల్ : 92477-31129
ramanaidunimmala@gmail.com



**డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

సాంఘిక సంక్షేమం, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ శాఖలు
మొబైల్ : 98491-94903
doctorswamydola@gmail.com



**కందుల దుర్గేశ్**

పర్యాటక, సాంస్కృతిక శాఖ
మొబైల్ : 91128-99999
lakshmidurgesh@gmail.com



**కొల్లు రవీంద్ర**

గనులు, ఎక్సైజ్ శాఖలు
మొబైల్ : 99851-22254
kolluravindra@gmail.com



**కింజరాపు అచ్చెన్నాయుడు**

వ్యవసాయం, సహకారశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్మెంట్, మత్స్య శాఖలు మొబైల్ : 94401- 96777
katchannaidu@gmail.com



**అనిత వంగలపూడి**

**హోం శాఖ,** మొబైల్ :80994- 88888
- 90955- 48888
anithavangalapudi@gmail.com



**ఎస్ సవిత పెనుకొండ**

బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖలు
మొబైల్ : 94406-10201
83091-70485
savithahpe1@gmail.com



**గొట్టిపాటి రవికుమార్**

విద్యుత్ శాఖ
మొబైల్ : 98485-25717
gravikumarmlaaaddanki@gmail.com



**నాదెండ్ల మనోహర్**

ఆహార, పౌర సరఫరాల శాఖలు
మొబైల్ : 98490-00006
nadendlamanohar@gmail.com



**డాక్టర్ పొంగూరు నారాయణ**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ
మొబైల్ : 98481-72501
narayanaponguru@gmail.com



**గుమ్మిడి సంధ్యారాణి**

**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)**

గుమ్మడి సంధ్యారాణి -స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ
మొబైల్ : 94916-99633



**సత్యకుమార్ యాదవ్**

- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, మెడికల్ ఎడ్యుకేషన్ శాఖలు
మొబైల్ : 98105-09999
- 74829-99999
satyaosd@gmail.com



**కొలుసు పార్థసారథి**

గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖలు
మొబైల్ :
98483-04112
96983-59999
nitinkrishna1811@gmail.com



**కొండపల్లి శ్రీనివాస్**

ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై ఎంపవర్మెంట్ శాఖలు
మొబైల్ : 91771-12349
skondapalli9@gmail.com



**బీసీ జనార్ధనరెడ్డి**

రహదారులు, భవనాల శాఖలు
మొబైల్ : 94944-94944
94410- 43333
bcjreddy2@gmail.com



**ఆనం రామ నారాయణ రెడ్డి**

దేవాదాయ శాఖ
మొబైల్ : 98490- 48855
94412-20555
ananmramanarayanareddy
139@gmail.com



**వాసంశెట్టి సుభాష్**

కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖలు
మొబైల్ : 95344-44999
subashforrcp@gmail.com



**టీజీ భరత్**

పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలు
మొబైల్ :
98483-59999
tgbharath@
hotmail.com



**మండిపల్లి రాంపప్రాద్ రెడ్డి**

రవాణా, యువజన సర్వీసులు, క్రీడలు
మొబైల్ :
63610-27470



## సూపర్-8లో అఫ్గానిస్థాన్.. టేబుల్ టాపర్‌గా సంచలనం!

టీ20 వరల్డ్ కప్-2024లో అఫ్గానిస్థాన్ సంచలనం సృష్టించింది. విజయాలతో హోరెత్తించి సూపర్-8కు అర్హత సాధించింది. శుక్రవారం ట్రినిడాడ్ వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో ఘనంగా నెగ్గి తదుపరి దశకు చేరింది. గ్రూప్-సీలో ఉన్న అఫ్గాన్ ఆడిన మూడింట్లో గెలిచి టేబుల్ టాపర్గా నిలిచింది. వెస్టిండీస్తో కలిసి తమ గ్రూప్ నుంచి నెక్స్ట్ లెవల్ ఫైట్కు క్వాలిఫై అయ్యింది.
మొదట బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.5 ఓవర్లలో 95 పరుగులకు కుప్పకూలింది. వికెట్ కీపర్ కిప్లిన్ (27; 32 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. ఫజల్లా ఫరూకీ (3/16) మూడు వికెట్లతో సత్తాచాటాడు. నవీనుల్ రెండు, నూర్ అహ్మద్ ఒక్క వికెట్ తీశారు. పపువా నలుగురు బ్యాటర్లు రనౌటవ్వడం గమనార్హం. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన పసికూనకు ఆదిలోనే వరుస షాక్లు తగిలాయి. 17 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.
ఓపెనర్ టోనీ (11; 18 బంతుల్లో, 1 ఫోర్) కాస్త ప్రతిఘటించడంతో పవర్ప్లేలో పపువా 30 పరుగులు చేసింది.
కానీ వరుసగా వికెట్లు కోల్పోయింది. 50 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా చేరింది. కానీ టేలెండర్ అలెయ్ (13; 19 బంతుల్లో, 2 ఫోర్లు)తో కలిసి కిప్లిన్ జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. అనంతరం ఛేదనలో అఫ్గానిస్థాన్ 15.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది.
గుల్బాదిన్ నైబ్ (49 నాటౌట్, 36 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడాడు. అయితే అఫ్గాన్ ఛేదన సాఫీగా సాగలేదు. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ ఏడు బంతులు ఎదుర్కొని డకౌట్ అయ్యాడు. ఫామ్లో ఉన్న మరో ఓపెనర్ గుర్బాజ్ (11; 7 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన గుల్బాదిన్.. అజ్మతుల్లా (13; 18 బంతుల్లో, 1 ఫోర్), మహ్మద్ నబీ (16 నాటౌట్, 23 బంతుల్లో, 1 ఫోర్) స్కోరుబోర్డు ముందుకు నడిపి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

# క్రికెట్ చరిత్రలో చెత్త రికార్డు



టీ20 క్రికెట్ అంటే సాధారణంగా అందరూ కోరుకునేది ధనాధన్ బ్యాటింగ్. బ్యాటర్ల విధ్వంసంతో స్టాండ్స్లోని ప్రేక్షకులు ఫీల్డర్లుగా మారిపోతే... ఆ అనుభూతి వేరుగా ఉంటుంది. అందుకే పొట్టి ఫార్మాట్లో ఎక్కువగా ఫ్లాట్ పిచ్ సిద్ధం చేస్తుంటారు. ఇక కొందరు అభిమానులు మాత్రం టీ20ల్లోనూ బ్యాటుకు బంతికి సమానమైన పోటీ ఉండాలని భావిస్తుంటారు. అప్పుడే అసలు మజా వస్తుందని అంటుంటారు. బ్యాటింగ్-బౌలింగ్కు సమానంగా అనుకూలించే పిచ్లపై 160 స్కోరు కూడా ఉత్కంఠ పోరుగా సాగుతుంటుంది. ప్రతి బౌలర్ కూడా పిచ్ నుంచి ఆశించేది ఇదే. కానీ బ్యాటర్లపై బౌలర్లు ఆధిపత్యం చెలాయించేలా పిచ్ ఉంటే.. టీ20 ఫార్మాట్ రుచినే పోతుంది. ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్లో అదే పరిస్థితి నెలకొంది. తొలిసారి ప్రపంచకప్కు ఆతిథ్యం ఇచ్చిన అమెరికాలో డ్రాప్ఇన్ పిచ్లు పేలవమైన రికార్డులకు వేదికగా మారింది.
110+ స్కోరే కొండంత లక్ష్యంగా దిగ్గజ బ్యాటర్లకే మారిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే అమెరికాలో లీగ్ దశ మ్యాచ్లు మాత్రమే జరగనున్నాయి. సూపర్-8 నుంచి మెగాటోర్నీ ఫైనల్ వరకు వెస్టిండీస్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే విండీస్లోని పిచ్లు కూడా స్లోగానే ఉన్నాయి. కరేబియన్ దీవుల్లో జరిగిన లీగ్ స్టేజ్ మ్యాచ్లో కూడా స్వల్ప స్కోరులే నమోదయ్యాయి. దీంతో ప్రస్తుతం టీ20 ప్రపంచకప్లో ఇప్పటికీ 29 మ్యాచ్లే అయినప్పటికీ కోరుకోని రికార్డు నమోదైంది.
100 కంటే తక్కువ స్కోర్లు అత్యధికసార్లు నమోదైన టీ20 వరల్డ్ కప్గా '2024 ప్రపంచకప్' రికార్డు సృష్టించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు తొమ్మిది సార్లు 100 కంటే తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. ఇందులో ప్రత్యర్థి జట్లను అఫ్గానిస్థాన్ మూడు సార్లు సెంచరీ కొట్టకుండా కట్టడి చేయడం విశేషం. ఉగాండను 58 పరుగులకు, న్యూజిలాండ్ను 75, పపువా న్యూ గినియాను 95 పరుగులకే ఆలౌట్ చేసింది.
అంతకుముందు 100 కంటే తక్కువ స్కోర్లు నమోదైన టీ20 వరల్డ్ కప్లుగా 2014, 2021 టోర్నీలు నిలిచాయి. ఈ రెండు ప్రపంచకప్లో ఎనిమిది సార్లు 100 కంటే తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. 2014 వరల్డ్ కప్కు బంగ్లాదేశ్, 2021 ప్రపంచకప్కు దుబాయ్ ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే.

## భారత్ కొంపముంచిన ఐసీసీ సీడింగ్..

# బలమైన జట్లతో సూపర్-8!



టీ20 వరల్డ్ కప్లో సూపర్-8 రేసు ఓ ముగింపుకు వచ్చింది. గ్రూప్-ఏ నుంచి భారత్ తుదిపరి దశకు అర్హత సాధించింది. ఇక మిగిలిన స్థానం కోసం అమెరికాతో పాకిస్థాన్ పోటీపడుతోంది. అయితే ఫ్లోరిడాలోని వాతావరణ పరిస్థితి ప్రకారం మిగిలిన గ్రూప్-ఏ మ్యాచ్లు సజావుగా జరుగుతాయనే పరిస్థితి కనిపించట్లేదు. దీంతో పాక్ కంటే యూఎస్ఏకే సూపర్-8 అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక గ్రూప్-బీలో ఆస్ట్రేలియా క్వాలిఫై అయ్యింది. మిగిలిన బెర్త్ కోసం ఇంగ్లండ్, స్కాట్లాండ్ పోటీపడుతున్నాయి. ఒమన్పై సంచలన విజయంతో ఇంగ్లండ్ పోటీలో ముందడుగు వేసింది. ఈ లెక్కన ఆసీస్తో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ సూపర్-8కు చేరుకునే అవకాశాలే ఎక్కువ. గ్రూప్-సీ నుంచి అఫ్గానిస్థాన్, వెస్టిండీస్ అధికారికంగా అర్హత సాధించింది. మిగిలిన గ్రూప్-డీలో దక్షిణాఫ్రికా తదుపరి దశకు చేరింది. సఫారీలతో పాటు బంగ్లాదేశ్ క్వాలిఫై అయ్యే ఛాన్స్ అధికంగా ఉన్నాయి.

**సీడింగ్ అంటే ఏంటి?**

దీంతో సూపర్-8లో బరిలోకి దిగే ఎనిమిది జట్లు దాదాపు ఖరారయ్యాయి. వీటిని రెండు గ్రూప్లు విభజించనున్నారు. అయితే లీగ్ స్టేజ్లో గ్రూప్లో నిలిచిన టాప్ ర్యాంకుల ఆధారంగా జట్లను ఐసీసీ వేరు చేయట్లేదు. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందే ఐసీసీ సీడింగ్ చేసింది. అంటే సూపర్-8లో ఏ గ్రూప్లో ఏఏ దేశాలు ఉండాలో ముందుగానే నిర్ణయించింది. ఈ నిర్ణయంతో భారత్ బలమైన ప్రత్యర్థులతో తలపడాల్సి వస్తుంది.
గ్రూప్ స్టేజ్ ఫలితాలతో సంబంధం లేకుండా ఐసీసీ ముందుగానే ఫేవరేట్ టీమ్స్తో సూపర్-8ను రెండు గ్రూప్లుగా విభజించింది. వరల్డ్ కప్ ఆసక్తికరంగా సాగాలని తదుపరి దశకు చేరుకునే జట్లను ముందుగానే అంచనా వేసి షెడ్యూల్ చేసింది. గ్రూప్-1లో భారత్ (1), ఆస్ట్రేలియా (2), న్యూజిలాండ్ (1), శ్రీలంక (ఏ2)ను ఉంచింది. అలాగే గ్రూప్-2లో పాకిస్థాన్ (2), ఇంగ్లండ్ (1), వెస్టిండీస్ (2), సౌతాఫ్రికా (ఏ1)ను ఎంపిక చేసింది.
కానీ అనూహ్యంగా గ్రూప్-1లో 1గా భావించిన న్యూజిలాండ్, ఏ2గా అనుకున్న శ్రీలంక లీగ్ స్టేజ్లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే వాళ్ల స్థానంలో అర్హత సాధించిన అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ (అంచనా)తో భారత్ సూపర్-8లో పోటీపడాల్సి వస్తుంది. లీగ్ స్టేజ్లో గ్రూప్ టేబుల్లో ఫలితాల ఆధారంగా సూపర్ పోరులు నిర్వహిస్తే ఆస్ట్రేలియాతో భారత్ తలపడాల్సిన పరిస్థితి రాకపోయేది. కానీ సీడింగ్ ద్వారా ఇప్పుడు ఆసీస్తో భారత్ ఢీకొనాల్సి ఉంది. ఇక జోరు మీదున్న అఫ్గానిస్థాన్తో సూపర్-8లో టీమిండియా పోటీపడాల్సి ఉంది.

టీ20 వరల్డ్ కప్ సూపర్-8లో భారత్ షెడ్యూల్
జూన్ 20: భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్- బార్బడోస్ (రాత్రి 8 గంటలకు)
జూన్ 22: భారత్ వర్సెస్ బంగ్లాదేశ్- ఆంటిగ్వా (రాత్రి 8 గంటలకు)
జూన్ 24: భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా- లూసియా (రాత్రి 8 గంటలకు)


# సెహ్వాగ్ ఎవరు? సమాధానం చెప్పాల్సిన పనిలేదు!



క్రికెట్ ప్రపంచంలో విధ్వంసకర మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ గురించి పరిచయం అక్కర్లేదు. ప్రత్యర్థి ఎవరైనా, పిచ్ బౌలింగ్కు గొప్పగా అనుకూలిస్తున్నా ఆది నుంచే బౌలర్లపై విరుచుకుపడుతూ పరుగుల వరద పారించాడు. అందుకే భారత్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా సెహ్వాగ్కు ఫ్యాన్స్ ఉంటారు. అయితే మీడియా సమావేశంలో వీరేంద్ర సెహ్వాగ్ గురించి బంగ్లాదేశ్ ఆల్రౌండర్ షకిబ్ అల్ హసన్ను ఓ జర్నలిస్ట్ ప్రశ్నించాడు.
దానికి షకిబ్.. సెహ్వాగ్ అంటే తెలియని వ్యక్తిగా 'ఎవరు?' అని సమాధానమివ్వడం గమనార్హం. అసలేం జరిగిందంటే.. నెదర్లాండ్స్పై విజయంలో షకిబ్ కీలక పాత్ర పోషించాడు. 46 బంతుల్లో అజేయంగా 64 పరుగులు చేశాడు. షకిబ్ అర్ధశతకంతో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 159 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో నెదర్లాండ్స్ ఎనిమిది వికెట్లు కోల్పోయి 134 పరుగులే చేసింది. అయితే దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో బంగ్లాదేశ్ నాలుగు పరుగుల తేడాతో ఓటమిపాలైంది.
ఆ ఛేదనలో షకిబ్ విఫలమయ్యాడు. నోకియా బౌలింగ్లో పుల్ షాట్కు యత్నించి వెనుదిరిగాడు. నాలుగు బంతుల్లో మూడు పరుగులే చేశాడు. దీనిపై వీరేంద్ర సెహ్వాగ్ మాట్లాడుతూ షకిబ్ను విమర్శించాడు. కాసేపు క్రీజులో ఉండటానికి ప్రయత్నించాల్సిందని అన్నాడు. హెడెన్, గిల్క్రిస్ట్లా షార్ట్ బాల్స్లో పుల్ షాట్ ఆడాలనుకోవడం పొరపాటు అని, తన ప్రమాణాలకు తగ్గట్టుగా స్ట్రోక్స్ ప్లేతో ఆడాల్సిందని పేర్కొన్నాడు. అనుభవజ్ఞుడు, మాజీ కెప్టెన్ అయిన షకిబ్ నుంచి ఇలాంటి ప్రదర్శన కోరుకోలేదని సెహ్వాగ్ తెలిపాడు.
దీని గురించి షకిబ్ను ప్రెస్ కాన్ఫరెన్స్లో అడగగా.. "ఎవరు? విమర్శలకు ఏ ఆటగాడు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. జట్టుకు సాయపడటమే ఆటగాళ్ల బాధ్యత. ఓ బ్యాటర్ పరుగులు సాధించాలి. ఓ బౌలర్ మెరుగ్గా బౌలింగ్ చేయాలి. వికెట్లు కాస్త అదృష్టంపై ఆధారపడుతుంది. ఇక ఓ ఫీల్డర్ పరుగులను నియంత్రించాలి. క్యాచ్లు అందుకోవాలి. ఎవరికీ సమాధానం ఇవ్వాల్సిన పనిలేదు. అయితే జట్టుకు అండగా నిలవకలేపోయిన సందర్భంలో ఆటగాళ్లపై చర్చ సాగుతుంటుంది. ఇది అంత పెద్ద విషయమేమి కాదు" అని షకిబ్ బదులిచ్చాడు.

## న్యూజిలాండ్ కొంపముంచిన అఫ్గానిస్థాన్..

# టోర్నీ నుంచి ఔట్



టీ20 వరల్డ్ కప్లో సూపర్-8కు చేరాలనుకున్న న్యూజిలాండ్ ఆశలు ఆవిరి అయ్యాయి. పపువా న్యూ గినియాపై అఫ్గానిస్థాన్ విజయం సాధించడంతో కివీస్ అధికారంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. లీగ్ స్టేజ్లోనే ఇంటిముఖం పట్టింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో మొదటి రౌండ్లోనే వెనుదిరడం న్యూజిలాండ్కు ఇదే తొలిసారి. గ్రూప్-సీ నుంచి అఫ్గానిస్థాన్, వెస్టిండీస్ తదుపరి దశకు అర్హత సాధించాయి. శుక్రవారం ట్రినిడాడ్ వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో అఫ్గానిస్థాన్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పపువా 19.5 ఓవర్లలో 95 పరుగులకు కుప్పకూలింది. కిప్లిన్ (27; 32 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. ఫజల్లా ఫరూకీ (3/16) మూడు వికెట్లతో సత్తాచాటాడు. అనంతరం ఛేదనలో అఫ్గానిస్థాన్ 15.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. గుల్బాదిన్ నైబ్ (49 నాటౌట్, 36 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడాడు. అయితే ఈ విజయంతో అఫ్గానిస్థాన్ ఖాతాలో ఆరు పాయింట్లు చేరాయి. టేబుల్ టాపర్గా నిలిచింది. వెస్టిండీస్ కూడా ఆరు పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇరు జట్లు ఆడిన మూడింట్లో నెగ్గాయి. మరోవైపు న్యూజిలాండ్ ఆడిన రెండు మ్యాచ్లో ఓటమిపాలైంది. పాయింట్ల ఖాతా తెరవకుండా, -2.425 నెగటివ్ రనటుతో పట్టికలో అట్టడుగన నిలిచింది. శుక్రవారం ఉగాండతో, సోమవారం పపునా న్యూ గినియాలతో కివీస్ తలపడనుంది. పసికూనలతో జరిగే ఈ మ్యాచ్లో న్యూజిలాండ్ ఘన విజయాలు సాధించనప్పటికీ సూపర్-8కు అర్హత సాధించలేదు. ఎందుకంటే మిగిలిన మ్యాచ్లో గెలిచినా కివీస్ గరిష్ఠంగా నాలుగు పాయింట్లకే చేరుకుంటుంది. ఇప్పటికే అఫ్గానిస్థాన్, వెస్టిండీస్ ఆరు పాయింట్లు సాధించాయి. దీంతో న్యూజిలాండ్కు గ్రూప్-సీలో టాప్లో నిలిచే దారులు మూసుకుపోయాయి. రెండు మ్యాచ్లు మిగిలుండగానే సూపర్-8 ఆశలు ఆవిరయ్యాయి.

## దరిద్రాన్ని జేబులో పెట్టుకున్నాడేమో..

# దారుణమైన రనౌట్!




టీ20 వరల్డ్ కప్-2024లో అఫ్గానిస్థాన్ సత్తాచాటుతోంది. శుక్రవారం ట్రినిడాడ్ వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో నెగ్గి సూపర్-8కు అర్హత సాధించింది. అఫ్గాన్ ఆడిన మూడింట్లో ఘన విజయాల్ని అందుకుంది. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.5 ఓవర్లలో 95 పరుగులకు కుప్పకూలింది. వికెట్ కీపర్ కిప్లిన్ (27; 32 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్.అఫ్గాన్ బౌలర్లలో ఫజల్లా ఫరూకీ (3/16) మూడు వికెట్లతో సత్తాచాటాడు.
నవీనుల్ రెండు, నూర్ అహ్మద్ ఒక్క వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో అఫ్గానిస్థాన్ 15.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది.గుల్బాదిన్ నైబ్ (49 నాటౌట్, 36 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడాడు. మహ్మద్ నబీ (16 నాటౌట్, 23 బంతుల్లో, 1 ఫోర్) కీలక పరుగులు చేశాడు.ఈ మ్యాచ్లో పపువా న్యూ గినియా బ్యాటర్లు ఏకంగా నలుగురు రనౌటవ్వడం గమనార్హం. ఓపెనర్ అసాద్ (3; 2 బంతుల్లో), చాద్ (9; 26 బంతుల్లో), నార్మన్ (డకౌట్, 7 బంతుల్లో), సెమో (2; 3 బంతుల్లో) రనౌట్ రూపంలో వెనుదిరిగారు. అయితే నార్మన్ రనౌట్ అయిన తీరు నెట్టింట వైరల్గా మారింది.
అజ్మతుల్లా వేసిన 13వ ఓవర్ తొలి బంతికి నార్మన్ మిడాన్ మీదుగా షాట్కు యత్నించి సింగిల్కు ప్రయత్నించాడు. అక్కడే కాచుకుని ఉన్న రషీద్ ఖాన్ బంతిని అందుకుని వికెట్లకు మెరుపు త్రో వేశాడు.స్టంప్స్కు బంతి తగిలేలోపే నార్మన్ క్రీజులోకి వచ్చేలా దూసుకొచ్చాడు. కానీ దురదృష్టవశాత్తు క్రీజుకు ఇంచు దూరంలో బ్యాటు నేలకు తాకి ఆగిపోయింది. ఈ లోపు బంతి వికెట్లను తాకేసింది. దీంతో నార్మన్ అన్లక్కీ, దరిద్రాన్ని జేబులో పెట్టుకొని వచ్చాడని నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు.
కాగా, రనౌట్ రూపంలో తమ బ్యాటర్లు నలుగురు ఔటవ్వడంపై పపువా న్యూ గినియా కెప్టెన్ అసాద్ స్పందిచాడు.
అఫ్గానిస్థాన్ బౌలింగ్ యూనిట్ గొప్పదని, కానీ వాళ్లకు నాలుగు వికెట్లు రనౌట్ల రూపంలో గిఫ్ట్గా ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని అన్నాడు.

# చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్.. రికార్డులన్నీ బ్రేక్!



సూపర్-8కు అర్హత సాధించాలంటే ఘన విజయం సాధించాల్సిన తరుణంలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ జూలు విదిల్చింది. శుక్రవారం ఒమన్తో జరిగిన మ్యాచ్లో ఆల్రౌండ్ షోతో అదరగొట్టి టీ20 ప్రపంచకప్లో ఆలస్యంగా బోణీ కొట్టింది. నెట్రన్రేటును గణనీయంగా పెంచుకుని -1.800 నుంచి +3.081కు చేరుకుంది. ఈ క్రమంలో వరల్డ్ రికార్డులు బద్దలుకొట్టింది.
స్కాట్లాండ్తో జరగాల్సిన తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. రెండో మ్యాచ్లో ఆస్ట్రేలియా చేతిలో పరాజయాన్ని చవిచూసింది. దీంతో ఇంగ్లండ్ సూపర్-8 అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. మిగిలిన రెండు మ్యాచ్లో కేవలం గెలవడమే కాకుండా, స్కాట్లాండ్(5 పాయింట్లు, +2.164 ) నెట్రన్రేటును అధిగమించేలా సత్తాచాటాలి. ఈ తరుణంలో ఒమన్తో జరిగిన మ్యాచ్లో 3.1 ఓవర్లలోనే రికార్డు ఛేదన చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన ఒమన్ 13.2 ఓవర్లలో 47 పరుగులకు ఆలౌటైంది. అదిల్ రషీద్ (4/11) నాలుగు వికెట్లతో, మార్క్ వుడ్ (3/12), జోఫ్రా ఆర్చర్ (3/12) చెరో మూడు వికెట్లతో విజృంభించారు. ఒమన్ బ్యాటర్లలో షోయబ్ ఖాన్ (11; 23 బంతుల్లో, 1 ఫోర్) మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నాడు. అనంరం ఛేదనలో ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయి 3.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. కెప్టెన్ బట్లర్ (24 నాటౌట్; 8 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) బౌలర్లపై విరుచుకుపడ్డాడు.
టీ20 వరల్డ్ కప్లో బంతుల పరంగా అత్యంత వేగంగా ఛేదన చేసిన జట్టుగా ఇంగ్లండ్ చరిత్ర సృష్టించింది. ఒమన్పై 101 బంతులు మిగిలుండగానే ఇంగ్లండ్ లక్ష్యాన్ని అందుకోవడం విశేషం. అంతకుముందు ఈ రికార్డు శ్రీలంక పేరిట ఉంది. 2014 ప్రపంచకప్లో నెదర్లాండ్స్పై లంక 90 బంతులు మిగిలుండగానే టార్గెట్ను సాధించింది. పదేళ్ల తర్వాత లంక రికార్డును ఇంగ్లండ్ తునాతునకలు చేసింది. ఈ జాబితాలో తర్వాతి స్థానంలో ఆస్ట్రేలియా (86 బంతులు, నమీబియాపై -2024), ఆస్ట్రేలియా (82 బంతులు, బంగ్లాదేశ్పై-2021), భారత్ (81 బంతులు, స్కాట్లాండ్పై-2021) ఉన్నాయి.

## ఫ్లోరిడాలో భారీ వర్షాలు.. ఎమర్జెన్సీ ప్రకటన..

# పాక్ సూపర్-8 ఆశలపై నీళ్లు!




టీ20 ప్రపంచకప్ మ్యాచులకు అమెరికాలోని మూడు నగరాలు ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే న్యూయార్క్లో మ్యాచ్లు పూర్తయ్యాయి. ఇక ఫ్లోరిడా(ఫోర్ట్ లాడర్డేల్), డల్లాస్లో మ్యాచ్లు మిగిలున్నాయి. అయితే ఈ వారం కీలక మ్యాచ్లు జరగనున్న ఫ్లోరిడా, ఫోర్ట్ లాడర్డేల్లో భారీ వరదల కారణంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. దీంతో స్థానిక అధికారులు సౌత్ ఫ్లోరిడా విమానాశ్రయాలకు వందలాది విమానాలను క్యాన్సిల్ చేశారు.
**పాకిస్థాన్ సూపర్-8 ఆశలపై నీళ్లు.. :** ఫ్లోరిడాలో ఎమర్జెన్సీ పాకిస్థాన్ సూపర్-8 అవకాశాలకు గండికొట్టింది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి సూపర్-8కు టీమిండియా అర్హత సాధించింది. రెండో స్థానం కోసం ఆతిథ్య అమెరికా, పాకిస్థాన్ పోటీ పడుతున్నాయి. ఫోర్ట్ లాడర్డేల్లోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజినల్ పార్కులో జూన్ 14న ఐర్లాండ్తో యూఎస్, 16న పాక్ తలపడతాయి.
అమెరికా, ఐర్లాండ్ను ఓడించినా లేదా వర్షంతో మ్యాచ్ రద్దు అయినా సరే యూఎస్ సూపర్- 8కి దూసుకెళుతుంది. ఒకవేళ ఈ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే, ఆదివారం ఐర్లాండ్పై పాక్ గెలిచినా కూడా ఎలాంటి ఫలితం ఉండదు. అదే ఐర్లాండ్ చేతిలో అమెరికా ఓడిపోతే మాత్రం ఆదివారం పాకిస్థాన్కు అవకాశం ఉంటుంది.కాగా, యూఎస్ 3 మ్యాచుల్లో 2 గెలిచి నాలుగు పాయింట్లతో ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతోంది. కానీ వారి నెట్ రన్ రేట్ +0.127గా ఉంది. ఇక పాక్ నెట్ రన్ రేట్ (+0.191) నెట్ రన్ రేట్ అమెరికా కంటే మెరుగ్గా ఉంది. ఇది వారికి కలిసొచ్చే అంశం. అంటే పాక్, ఐర్లాండ్ను స్వల్ప తేడాతో ఓడించినా సరిపోతుంది. సూపర్-8కి క్వాలిఫై అవుతుంది. కానీ, ఫ్లోరిడాలో ఎమర్జెన్సీ ప్రకటనతో ఇప్పుడు మ్యాచ్లు జరగడంపై అనుమానం వ్యక్తమవుతోంది. అదే జరిగితే పాక్ ఇంటిదారి పట్టక తప్పదు.
**ఫోర్ట్ లాడర్డేల్లో చిక్కుకుపోయిన శ్రీలంక జట్టు..:** ఇక టీ20 వరల్డ్ కప్లో పాల్గొంటున్న శ్రీలంక జట్టు భారీ వరదల కారణంగా ఫోర్ట్ లాడర్డేల్లో చిక్కుకుపోయింది. ఇప్పటికే ఇదే వేదికగా జూన్ 12న నేపాల్తో శ్రీలంక ఆడాల్సిన తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

## ఆల్‌టైమ్ రికార్డుకు వాళ్లే కారణం

డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ కాస్త ఆలస్యమైనా టీ20 వరల్డ్ కప్లో ఘనంగా బోణీ కొట్టింది. సూపర్-8కు అర్హత సాధించాలంటే తప్పక గెలవాల్సిన తరుణంలో రికార్డు ఛేదనతో చరిత్ర సృష్టించింది. కేవలం 3.1 ఓవర్లలోనే ఒమన్పై విజయం సాధించి గణనీయంగా నెట్రన్రేటును మెరుగుపర్చుకుంది. -1.800 నుంచి +3.081కు చేరుకుని నెట్రన్రేట్లో స్కాట్లాండ్ను అధిగమించి రేసులో ముందడుగు వేసింది.ఆంటిగ్వా వేదికగా శుక్రవారం ఒమన్తో జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఒమన్ 13.2 ఓవర్లలో 47 పరుగులకు ఆలౌటైంది. అదిల్ రషీద్ (4/11) నాలుగు వికెట్లతో, మార్క్ వుడ్ (3/12), జోఫ్రా ఆర్చర్ (3/12) చెరో మూడు వికెట్లతో విజృంభించారు. ఒమన్ బ్యాటర్లలో షోయబ్ ఖాన్ (11; 23 బంతుల్లో, 1 ఫోర్) మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నాడు. అనంతరం ఛేదనలో ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయి 3.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. కెప్టెన్ బట్లర్ (24 నాటౌట్; 8 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 101 బంతులు మిగిలుండగానే గెలిచిన ఇంగ్లండ్.. టీ20 వరల్డ్ కప్లో బంతుల పరంగా అత్యంత వేగంగా ఛేదన చేసిన జట్టుగా చరిత్ర సృష్టించింది. కాగా, మ్యాచ్ అనంతరం తమ రికార్డు విజయం గురించి ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ మాట్లాడాడు. బౌలర్ల గొప్ప ప్రదర్శన వల్లే ఈ ఘనత సాధించామని అన్నాడు. నెట్రన్రేటు మెరుగుపర్చుకోవాలనే దూకుడుగా బ్యాటింగ్ చేసే క్రమంలో రికార్డు అందుకున్నామని అన్నాడు."బౌలర్లు అదరగొట్టారు. ఆదిలోనే వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు కట్టడిచేశారు. వికెట్పై కాస్త ఎక్స్ట్రా బౌన్స్ లభించింది. చక్కని లైన్ అండ్ లెంగ్త్తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. స్పిన్ గొప్పగా అనుకూలిస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. ఇది ఎంతో మంచి వికెట్. మేం మెరుగైన నెట్రన్రేటు కోసమే ప్రయత్నిస్తూ పాజిటివ్గా బ్యాటింగ్ చేశాం. ఇక స్కాట్లాండ్ వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ గురించి ఆలోచించట్లేదు. మా ఆట గురించి మాత్రమే దృష్టి సారిస్తున్నాం.నమీబియాపై ఘన విజయం సాధించడానికి ప్రయత్నిస్తాం" అని బట్లర్ అన్నాడు.

# సూర్య సినిమా

## ప్రతిభావంతులను ప్రోత్సహించడమే మా సంస్థ లక్ష్యం

చిత్ర పరిశ్రమలోకి రావాలనుకునే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యమని అన్నారు ప్రముఖ దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ. ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ వివరాలను ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ప్రెస్ మీట్ లో రామ్ గోపాల్ వర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో పోటీకి ఎంపికైన షార్ట్ ఫిలింస్ మేకర్స్, ఆర్జీవీ డెన్ ప్రొడ్యూసర్ రవి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ కాంటెస్ట్ కు ఎంట్రీలు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత రామ్ గోపాల్వర్మ మాట్లాడుతూ – మొదటి సినిమా శివ సమయంలో నా గురించి ఎవరికీ తెలియదు. శివ సినిమా ప్రేక్షకాదరణ పొందింది కాబట్టి రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో అందరికీ తెలిసింది. కానీ ప్రతిభ ఉండి నాలా ఇంకా ప్రపంచానికి తెలియాల్సిన వారు ఎంతోమంది ఉన్నారు. మా నాన్న అన్నపూర్ణ స్టూడియోలో సౌండ్ ఇంజినీర్ కాబట్టి నాకు సినిమా ఇండస్ట్రీలోకి వచ్చేందుకు వీలు దొరికింది. వచ్చాక నేను ఏం చేశాను అనేది తర్వాత విషయం. ముందు మన కాన్సెప్ట్ చెప్పేందుకు ఎవరో ఒకరు అవకాశం ఇవ్వాలి కదా. వివిధ ప్రాంతాల్లో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ తమలో ఎంతో ప్రతిభ ఉండి



కూడా అవకాశాలు పొందలేకపోతున్న వారు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారికి ఇండస్ట్రీతో ఒక యాక్సెస్ ఇచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కాంటెస్ట్ ఆర్జీవీ యువర్ ఫిల్మ్. ఈ కాంటెస్ట్ అనౌన్స్ చేసిన తర్వాత దాదాపు 400 ఎంట్రీలు వచ్చాయి. ఇవి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఉన్నాయి. వీటిలో 11 షార్ట్ ఫిలింస్ షార్ట్ లిస్ట్ చేసి ఎంపికచేశాం. నార్త్ ఇండియా నుంచి కూడా వచ్చాయి గానీ అవి షార్ట్ లిస్ట్ కాలేదు. షార్ట్ లిస్ట్ అయిన వాటిని సోషల్ మీడియాలో పోల్ కు పెట్టి ప్రేక్షకులు ఎక్కువ మంది బెస్ట్ డైరెక్టర్గా ఓటు వేసిన వారికి మా సంస్థలో అవకాశం ఇస్తాం. పేర్లు చెప్పను గానీ ఇప్పటికే వీరిలో నుంచి ఇద్దరిని సెలెక్ట్ చేశాను. వారికి సినిమా అవకాశం ఇవ్వబోతున్నాం. ఒక్క డైరెక్టర్స్ అనే కాదు. డీవోపీ, మ్యూజిక్ డైరెక్షన్ ఇలా..ప్రతి క్రాఫ్టులో టాలెంటెడ్ వారిని సెలెక్ట్ చేస్తున్నాం. ఈ పోల్కు రెండు వారాల టైమ్ తీసుకుంటాం. ఈ షార్ట్ ఫిలింస్ చేసిన వారు నాకంటే బాగా డైరెక్ట్ చేశారు. ఈ షార్ట్ ఫిలింస్లో మీరు ప్రొడక్షన్ వ్యాల్యూస్ చూడొద్దు. కాన్సెప్ట్ ను ఎంత బాగా కన్వే చేశారనేది మాత్రం చూడమని కోరుతున్నా. ఎందుకంటే మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్ సినిమాలు చూసిన మీకు వీరు అతి తక్కువ రిసోర్సెస్, బడ్జెట్లో చేసిన మూవీస్ నచ్చకపోవచ్చు. ఈ కాంటెస్ట్లో సెలెక్ట్ అయిన వారి ప్రతిభను ముందుగా మా సంస్థలో ఉపయోగించుకోవాలనేది నాది, ప్రొడ్యూసర్ రవిగారి స్వార్థం. అంతేగానీ వీళ్లందరికీ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలనేది ఒక్కటే ఆలోచన కాదు. ఆ తర్వాత వాళ్లు మమ్మల్ని వదిలేసి వెళ్తారనే విషయం కూడా తెలుసు అన్నారు.

## 'అలనాటి రామచంద్రుడు' నాన్న సాంగ్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యానర్పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష



హీరోయిన్గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమా నుంచి నాన్న సాంగ్ని లాంచ్ చేశారు. కంపోజర్ శశాంక్ తిరుపతి ఈ పాటని హార్ట్ టచ్చింగ్ బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. చిలుకూరి ఆకాష్ రెడ్డి లిరిక్స్ ఆకట్టుకునేలా వున్నాయి. అంజనా బాలకృష్ణన్, శ్రాగ్వి ఫ్లజంట్ వోకల్స్ ఫీల్ గుడ్ వైబ్ ని క్రియేట్ చేశాయి. ఈ మూవీలో సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, వెంకటేష్ కాకమును, చైతన్య గరికిపాటి ఇతర ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమ్ సాగర్ కెమరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి జే సి శ్రీకర్ ఎడిటర్.

## 'కమిటీ కుర్రోళ్ళు' టీజర్

పెరిగి పెద్దై బాధ్యతలను మోస్తున్న పెద్దవాళ్లనైనా, యువత అయినా ఏదో ఒక సందర్భంలో చిన్నతనమే బావుందని అనుకుంటాం. అలా అనుకోవటం కూడా నిజమే! ఎలాంటి పొరపచ్చాలు, అడ్డుగోడలు, బాధలు లేకుండా స్నేహితులతో కలిసి సరదాగా గడిపే బాల్యమే ఎంతో గొప్పది... ఈ పాయింట్ను బేస్ చేసుకుని రూపొందుతోన్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. నిహారిక కొణిదెల సమర్ప ణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామో దర్ స్టూడియోస్ బ్యానర్స్పై



రూపొందుతోన్నఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్తో మేకర్స్ అనుకున్న సమయానికి కన్నా ముందే సినిమా షూటింగ్ను పూర్తి చేయటం విశేషం. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ శుక్రవారం రోజున 'కమిటీ కుర్రోళ్ళు' టీజర్ విడుదలైంది. ప్రముఖ హీరో నితిన్ సోషల్ మీడియా వేదికగా టీజర్ను విడుదల చేసి చిత్ర యూనిట్కు అభినందనలు తెలిపారు. టీజర్ను గమనిస్తే కొంత మంది యువకులు వారి బాల్యాన్ని తలుచుకుంటే అప్పట్లో ఆటలు ఆడుకుంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరదాగా గడిపిన రోజులను గుర్తుకు తెచ్చుకుంటారు. చిన్నతనంలో వాళ్లందరూ కలిసి ఓ ఇడ్లీ అంగల్లో ఇడ్లీలు తినటం, పంపు సెట్టుకాడా సరదాగా స్నానాలు చేయటం వంటి సన్నివేశాలను మనం చూడొచ్చు.

## 'కన్నప్ప'ని ఆ పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే తీశాం.. డా.మోహన్ బాబు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్గా 'కన్నప్ప'ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నుంచి టీజర్ను రిలీజ్ చేశారు. ఈ మేరకు టీజర్ లాంచ్ ఈవెంట్ను గ్రాండ్గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..డా.మోహన్ బాబు మాట్లాడుతూ..లి 'కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుంది. భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసతో నిర్మించాం. భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహా నటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. శరత్ కుమార్ తీసిన పెదరాయుడు సినిమాను నేను తీశాను. ఎలాంటి పాత్రనైనా అవలీలగా శరత్ కుమార్ పోషించగలరు. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు. అన్ని రకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణంరాజు గారితో మాట్లా డాం. విష్ణు కోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే.. ప్రభాస్ కోసం రాసు కున్న కథను కూడా కృష్ణం రాజుగారు ఇచ్చేశారు. మేం మున్ముందు ఇంకా ఎన్నో ఈవెంట్లు నిర్వహిస్తాం. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా.. కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి' అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ..లి ' 'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ఆడియెన్ భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంత మందిని ఇక్కడకు పిలిచాను. 2014లో కన్నప్ప జర్నీ ప్రారంభమైంది. 2015లో నేను కన్నప్పని డెవలప్ చేస్తూ వెళ్తుంటే.. తణికెళ్ల భరణి గారు పూర్తిగా నాకే అప్పగించారు. నా దైవం, నా తండ్రి మోహన్ బాబు గారు, విన్ని, వినయ్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే కన్నప్పను తెరపైకి తీసుకు



రాగలిగాను. టీం సెట్ కాలేదు కానీ.. లొకేషన్ల కోసం వేట ప్రారంభించాను. శివుడు పర్మిషన్ ఇస్తే తీయడానికి రెడీగా ఉండాలనే అంతా సెట్ చేసి పెట్టుకున్నాను. గత ఏడాది ఆ శివుడు పర్మిషన్ ఇచ్చారు. మేం సినిమాను తీశాం. ఆయన ఆశీస్సుల వల్లే సినిమాను తీయగలిగాం. కన్నప్ప మైథాలజీ కాదు.. కన్నప్ప మన చరిత్ర. కట్టు కథ అంటే నమ్మకండి.. రెండో శతాబ్దంలో జరిగిన కథ.



## రాబిన్హుడ్ నుంచి లేడీ బాస్ నీరా వాసుదేవ్

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్టైనర్ 'రాబిన్హుడ్'లో డాజ్లింగ్ దివా శ్రీలీల ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీలీలాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఆమె పాత్రను లేడీ బాస్ నీరా వాసుదేవ్గా పరిచయం చేశారు. శ్రీలీల తన చుట్టూ టైట్ సెక్యూరిటీతో ప్రైవేట్ జెట్లో దిగినట్లు ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఆమె వెయిట్ తెలియకపోయినా హెడ్ వెయిట్ ఇన్ఫినిటీ. ఆమె యారోగెంట్ క్యారెక్టర్ లో కనిపిస్తుంది. టీజర్లో "జ్యోతీ, సునామీలో టి సైలెంట్ ఉండాలి... నా ముందు నువ్వు సైలెంట్గా ఉండాలి' అని శ్రీలీల చెప్పిన డైలాగ్ అలరించింది. మూవీలో శ్రీలీల పాత్ర, నితిన్ పాత్రకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నితిన్, శ్రీలీల పాత్రలు రాయడంలో వెంకీ కుడుముల స్పెషల్ కేర్ తీసుకున్నారు. విజువల్స్ గ్రాండ్గా అనిపించాయి. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్-క్లాస్గా వున్నాయి. నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## "తుఫాన్" ఫస్ట్ సింగిల్



వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్ కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ "తుఫాన్" చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురానున్నారు. ఈ రోజు "తుఫాన్" ఫస్ట్ సింగిల్ 'తుఫాన్ లా' రిలీజ్ చేశారు. 'తుఫాన్ లా' పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. హైమత్ మహమ్మద్ పాడారు. విజయ్ ఆంటోనీ, అచ్చు రాజమణి సంగీతాన్ని అందించారు. ' ఈ వాన నీలో ఈ క్షణం ఓ హోరై కురిసెనా.. పదే పదే ఆవేదనే నిన్నే వేధించెనా...నువ్వు నువ్వుగానే ఉన్న నీలో ఏదో యుద్ధమా..మాటలాడకున్న గుండెలోన ఇంత శబ్దమా..ఈ నిప్పు వానలే మరింత రాలేసురా, ఆ నొప్పె రేగుతూ ప్రళయాన్ని దాటేసురా, నిన్ను కాల్చుతున్న జ్వాలలన్నీ ఆర్పివేసి రా, తుఫానులా..' అంటూ సాగుతుంది పాట. హీరో క్యారెక్టరైజేషన్ లోని సంఘర్షణను వివరిస్తూ ఈ పాటను రూపకల్పన చేశారు.

## 'శ్వాగ్' నుంచి హైలీ ఎంటర్ టైనింగ్ 'రేజర్' టీజర్

వెరైటీ సబ్జెక్ట్లతో అలరిస్తున్న శ్రీవిష్ణు కింగ్ ఆఫ్ కంటెంట్ అని ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి సినిమాలోనూ కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ ఉండేలా చూసుకుంటూ డిఫరెంట్ స్క్రిప్ట్లను ఎంచుకుంటున్నారు. హసిత్ గోలీ దర్శకత్వంలో చేస్తున్న తన అప్ కమింగ్ యూనిక్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ 'శ్వాగ్'లో హిలేరియస్ రోల్ లో కనిపించనున్నారు. శ్వాగ్ శ్రీ విష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ అటెంప్ట్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాలోని అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన తర్వాత మేకర్స్ రేజర్ టీజర్ ని రిలీజ్ చేశారు. శ్రీవిష్ణు మగవారి గురించి స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో వీడియో ప్రారంభమవుతుంది. శ్రీవిష్ణు భవభూతి అనే మగ చావినిస్ట్ క్యారెక్టర్ పోషించారు. అతని లుక్స్, టెర్రిఫిక్ మేకోవర్ ఆడియన్స్ని సర్ ప్రైజ్ చేసింది. శ్రీవిష్ణు అద్భుతమైన చరిష్మా తో అందరిదృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. అతని క్యారెక్టర్ ప్రేక్షకులను రెండుగా డివైడ్ చేస్తుంది.



అతన్ని ప్రేమిం చినా, ద్వేషించినా, మీరు భవభూతిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు. టీజర్ హైలీ ఎంటర్టైనింగ్ గా ఉంది.

## కునాల్ కపూర్ ను స్వాగతించిన 'విశ్వంభర'

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' మేకర్స్ ఒక్కో అనౌన్స్మెంట్ తో ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విశ్వంభరతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి దర్శకుడు వశిష్ట అన్నీ క్రాఫ్ట్లలో చాలా కేర్ తీసుకుంటున్నారు. జిందగీ మొదలైన అనేక బాలీవుడ్ ప్రాజెక్టలలో నటించిన కునాల్ కపూర్ విశ్వంభరలో పవర్ ఫుల్ పాత్ర కోసం ఎంపికయ్యారు. మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు కునాల్ కు ఇది గొప్ప అవకాశం. విశ్వంభరలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్గా పని చేస్తున్నారు.



## అందాల నిక్కీ

హిందీ టెలివిజన్ నటి నిక్కీ తంబోలి సోషల్ మీడియా ద్వారా షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోల వల్ల ఎప్పుడూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎప్పటిలాగే నిక్కీ అందాల జాతరకి ఫిదా అవుతున్నారు. చీకటి గదిలో చితక్కొట్టుడు సినిమా ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడికి ఇప్పటికి సోషల్ మీడియాలో సం దడి చేస్తూనే ఉంది. కాం చన 3 లో నటించిన ఈ అమ్మడు అందంతో అల రించింది. బిగ్ బాస్ సీజన్ 14 లో ఆకట్టుకున్న ఈ అమ్మడు రన్నరప్ గా నిలిచింది. 2021 లో రియాలిటీ షో ఫియర్ ఫాక్టర్లో పాల్గొంది. ఇంకా పలు టీవీ షోల ద్వారా నిక్కీ తంబోలి ఆకట్టుకుంది. మధ్యలో సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అందాల ఆరబోత చేస్తూ ఆకట్టుకుంటూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల విందు హద్దులు దాటింది. అందాల నిక్కీ తంబోలీ తాజాగా బ్లాక్ డ్రెస్లో కన్నుల విందు చేసింది. థైస్ అందాలను చూపించడం ద్వారా నడుము అందాన్ని చూపించడం ద్వారా చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల ఆరబోత ఈమెకే సాధ్యం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు.



## ఫాదర్స్ డే స్పెషల్: చైతన్య రావ్ 'డియర్ నాన్న'

యంగ్ ట్యాలెంటెడ్ చైతన్య రావ్, యష్ణ చౌదరి లీడ్ రోల్స్లో నటించిన చిత్రం 'డియర్ నాన్న'. సూర్య కుమార్ భగవాన్ దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్ డే స్పెషల్గా ఈ చిత్రం జూన్ 14న నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన డియర్ నాన్న ట్రైలర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. కరోనా బ్యాక్ డ్రాప్, ఫాదర్ ఎమోషన్, చైతన్య రావ్, సూర్య కుమార్ భగవాన్ దాస్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి. ప్రొడక్షన్ వాల్యూస్, కంటెంట్ యూనిక్గా వున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్స్, ముఖ్యంగా ఫాదర్ అండ్ సన్ మధ్య వచ్చే సీన్స్ మనసుని హత్తుకున్నాయి. ఫాదర్స్ డే కి డియర్ నాన్న పర్ఫెక్ట్ ట్రీట్. ఈ చిత్రంలో సివిఎల్ నరసింహ, ఆదిత్య వరుణ్, వినీల్ ఇతరకీలక పాత్రలు పోషిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044